ప్రజల మాట ప్రగతి బాట

జహీరాబాద్ నియోజకవర్గం



కోహీర్ : దిగ్వాల్ గ్రామంలో ఓటర్లతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు



న్యాల్‌కల్ : న్యామతాబాద్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు

జహీరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు

# మీ సేవకుడిని.. ఆశీర్వదించండి

- స్థానిక బిడ్డను ఎన్నికల్లో ఆశీర్వదించాలి
- ఇంటింటికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు
- బీఆర్ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు
- జహీరాబాద్‌లో నామినేషన్ ర్యాలీ
- న్యాల్ కల్ మండలం న్యామతాబాద్‌లోని ఆలయంలో పూజలు, చర్చిలో ప్రార్థనలు



జహీరాబాద్ : ఆర్డీవో కార్యాలయం వద్ద మాట్లాడుతున్న మాణిక్‌రావు

జహీరాబాద్/ న్యాల్‌కల్/ కోహీర్, నవంబర్ 9 : స్థానిక బిడ్డను... శాసనసభ ఎన్నికల్లో ఓట్లు వేసి ఆశీర్వదించండి...ఇంటింటికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందిస్తాను.. అని జహీరాబాద్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు తెలిపారు. గురువారం జహీరాబాద్‌లోని ఆర్డీవో కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకారెడ్డికి నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జహీరాబాద్ నియోజకవర్గంలో పుట్టి పెరిగిన బిడ్డను ప్రజలు ఓట్లేసి ఆశీర్వదించాలన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు ఆవకాశం ఇచ్చిన సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుకు రుణపడి ఉంటాన్నారు. మూడుసార్లు పోటీ చేసేందుకు ఆవకాశం కల్పించిన బీఆర్ఎస్‌కు ఎప్పుడూ రుణపడి ఉంటానన్నారు. ఎన్నికల్లో తమకు మద్దతుగా ఉంటున్న నాయకులు, కార్యకర్తలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో టీఎస్ఐడీసీ చైర్మన్ తన్వీర్, డీసీఎంఎస్ చైర్మన్ మాల్కాపూరం శివకుమార్, టెలికాం బోర్డు సభ్యుడు పవార్ శంకర్‌నాయక్, నాయకులు అనుషమ్మ, కుత్బోద్దీన్, రామకృష్ణారెడ్డి ఉన్నారు.

## ప్రజా సేవకుడిగా వస్తున్నా

**★ న్యామతాబాద్‌లో మాణిక్‌రావు ప్రచారం**

స్థానికుడిగా.. ప్రజాసేవకు.. మీ బిడ్డగా వస్తున్నా.. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో ఆశీర్వదించాలని బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు కోరారు. ప్రచారంలో భాగంగా న్యాల్‌కల్ మండలంలోని న్యామతాబాద్ గ్రామంలో పర్యటించారు. గ్రామానికి చేరుకున్న ఆయనకు భాజభజంత్రీలు, డప్పుచప్పుళ్లు, భారీర్యాలీతో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నేతలు, కార్యకర్తలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామంలోని వీరభద్రేశ్వర ఆలయంలో స్వామివారిని ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు. ఆనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని, తిరిగి అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్సేనన్నారు. అనంతరం జహీరాబాద్‌లో నామినేషన్ వేయడానికి వెళ్లారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్, ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్, ఎంపీపీ వైస్ చైర్మన్ గౌసుద్దీన్, ఎంపీటీసీ దెశెట్టి పాటిల్, సర్పంచ్‌లు సరితాదేవదాస్, రవికుమార్, మారుతీయాదవ్, ఆత్మకమిటీ డైరెక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్, నాయకులు వీరారెడ్డి, నర్సింహారెడ్డి, భాస్కర్, అప్పారావుపాటిల్, దేవదాస్, షఫీయోద్దీన్, సాయిఅరుణ్‌కుమార్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, దేవదాస్, శ్రీనివాస్, మల్లికార్జున్, వీరన్న, జగన్నాథ్‌రెడ్డి, మల్లప్ప, మునీరోద్దీన్, మహేశ్ పాల్గొన్నారు.

## అందరూ కలిసికట్టుగా పనిచేయాలి

**★ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రవీందర్**

మాణిక్‌రావును గెలిపించడానికి నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మున్నూర్ రవీందర్ అన్నారు. న్యాల్‌కల్ మండలంలోని మెటల్‌కుంట, మామిడ్గి గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించారు. ఎన్నికల్లో మాణిక్‌రావును గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నర్సింహారెడ్డి, భాస్కర్, పాండురంగారావుపాటిల్, బస్వరాజ్‌పాటిల్, పాండురంగారెడ్డి, రాజేందర్‌రెడ్డి, సంగ్రాంపాటిల్, తుక్కారెడ్డి, మాణిక్‌రెడ్డి, ఎల్లారెడ్డి, రమేశ్, వినోద్‌రెడ్డి, శివరాజ్, షఫియొద్దీన్, మండల సర్పంచ్‌లు మారుతీయాదవ్, ఫిటర్‌రాజ్, చంద్రన్న, ఎంపీటీసీ దెశెట్టి పాటిల్, వార్డు సభ్యులు ప్రవీణ్, సంజీవ్, షఫీ, స్వామిదాస్ పాల్గొన్నారు.

## అందుబాటులో ఉంటా.. సేవ చేస్తా

**★ కోహీర్ మండలంలో మాణిక్‌రావు ప్రచారం**

కోహీర్ మండలం దిగ్వాల్, చింతల్‌ఘాట్, కొత్తూర్, కవేలి గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ నిరంతరం ప్రజల మధ్య ఉంటూ సేవ చేశానని, మరోసారి తనను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ తన్వీర్, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యుడు రామకృష్ణ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నర్సింహులు, ఎన్నికల ఇన్‌చార్జి రామృష్ణారెడ్డి, సర్పంచ్‌లు రాజశేఖర్, రవికిరణ్, నర్సింహులు, ఎంపీటీసీ బక్కారెడ్డి, మాజీ సర్పంచ్‌లు విఠల్‌రెడ్డి, మొగులయ్య, యాదవరెడ్డి, నాయకులు సుధీర్‌కుమార్, కలీం, సుభాశ్‌రెడ్డి, అంజయ్య, రియాజ్, ఆనంద్, సందీప్, కరణ్, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కోహీర్ : దిగ్వాల్‌లో మాణిక్‌రావుకు గజమాలతో స్వాగతం



జహీరాబాద్‌లోని సీడీసీ కార్యాలయంలో బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావును సన్మానిస్తున్న చైర్మన్ ఉమాకాంత్ పాటిల్



న్యాల్‌కల్ : మామిడ్గిలో మాణిక్‌రావుకు మద్దతుగా ఎన్నికల ప్రచారం



న్యాల్‌కల్ : మెటల్‌కుంటలో కార్యకర్తలతో మాట్లాడుతున్న రవీందర్



న్యాల్‌కల్ : మాణిక్‌రావును సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



న్యాల్‌కల్ : న్యామతాబాద్‌లోని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న కొనింటి మాణిక్‌రావు